రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 19 : పాఠశాల స్థాయి నుంచే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఐడీవోసీ సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్‌కు శనివారం అవగాహన, క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, కుటుంబీకులు, ఇరుగుపొరుగు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని వివిధ 61 పాఠశాలల్లో 122 మంది అంబాసిడర్లను నియమించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడంతో ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరుచూ నిర్వహించడంతో ప్రజల్లో అవగాహన కల్పించవచ్చని అన్నారు. ఎస్పీ సింధూశర్మ మాట్లాడుతూ.. జిల్లాలో 520లకు పైగా ప్రమాదాలు జరిగాయన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని, ప్రతి వాహనదారుడు అప్రమత్తంగా వాహనాన్ని నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో రాజు, డీఎస్పీ నాగేశ్వర్ రావు, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులు ప్రతిరోజూ కళాశాలకు హాజరు కావాలి

విద్యార్థులు ప్రతిరోజూ కళాశాలకు హాజరై విద్యాబుద్ధులు నేర్చుకోవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం రాష్ట్రంలో చివరి స్థానంలో ఉందని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే కళాశాల ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు రోజు కళాశాలకు వెళ్తున్నారా లేదా అని తెలుసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల సెల్‌ఫోన్ నంబర్లను కళాశాలలో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి షేక్ సలాం, తహసీల్దార్ సంజయ్ రావు, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి జ్యోతి, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

బజరంగ్‌దళ్ నాయకుల నిరసన

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న బజరంగ్‌దళ్ నాయకులు

కామారెడ్డి, అక్టోబర్ 19 : రాష్ట్రంలో రోజురోజుకూ హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోతున్నాయని బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట, అంతకుముందు నిజాంసాగర్ చౌరస్తాలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ దేవాలయాలపై దాడులను అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దేవతామూర్తుల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం, దేవాదాయ శాఖ మంత్రి ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సామల గంగారెడ్డి, కార్యదర్శి వల్లి రాజు, శ్రీకాంత్, అశోక్, తులసి, వినోద్, రాజు, వంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాన్సువాడ రూరల్/ఎల్లారెడ్డి రూరల్/ రామారెడ్డి, అక్టోబర్ 19 : బోర్లం సొసైటీ పరిధిలోని జక్కల్‌దాని తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు సంగ్రాం నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింహులుతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సురేందర్‌రావు, నాయకులు సంగ్యానాయక్, శ్రీనివాస్‌రెడ్డి, జగ్రాం, మన్నెచిన్న సాయిలు, నర్సింగ్, బన్సీ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్, శివ్వాపూర్, భిక్‌నూర్, సప్దల్‌పూర్, మీసానిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎల్లారెడ్డి సొసైటీ సీఈవో విశ్వనాథం, ఏఈవో ముఖీద్, రాజా గౌడ్, రవీందర్, నాయకులు నారాగౌడ్, మర్రి ప్రకాశ్, కుర్మ రవి, బోనగిరి ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు. రామారెడ్డితోపాటు పోసానిపేట్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ మర్రి సదాశివారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాల్లో సొసైటీ వైస్‌చైర్మన్ పశుపతి, డైరెక్టర్ గొల్లపల్లి లక్ష్మాగౌడ్, సదాశివనగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ రఫూఫ్, బీపేట రంజిత్, నామాల రవి, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైల్ సందర్శన

కామారెడ్డి, అక్టోబర్ 19 : కామారెడ్డి సబ్‌జైల్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి శనివారం సందర్శించారు. ఖైదీలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వంట గది, సామన్లను తనిఖీ చేశారు. ఖైదీలతో కాసేపు మాట్లాడారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది మాయ సురేశ్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది మోహన్ రావు, సబ్ జైలు సూపరింటెండెంట్ సంజీవరెడ్డి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ జూనియర్ అసిస్టెంట్ ఖాన్, సాయి ప్రణీత్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైల్‌ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ

మాచారెడ్డి, అక్టోబర్ 19 : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డిని మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. ఆయన వెంట మాచారెడ్డి పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

భిక్కనూరు, అక్టోబర్ 19 : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ శిరీష అన్నారు. మండలంలోని కాచాపూర్‌లో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో చట్టాలపై శనివారం అవగాహన కల్పించారు. కార్యకమంలో సిబ్బంది శిరీ ష, సౌందర్య, పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ న్యాయవాదిగా భిక్షపతి

భిక్కనూరు, అక్టోబర్ 19 : మండల కేంద్రానికి చెందిన గజ్జెల భిక్షపతి ఆర్టీసీ న్యాయవాదిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో ఆర్టీసీ తరపున ఆయన కేసులను వాదించనున్నారు.

కళాశాలలో తల్లిదండ్రులతో సమావేశం

బాన్సువాడ, అక్టోబర్ 19 : పట్టణంలోని ప్రభుత్వ బాలబాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. కళాశాలలో మౌలిక వసతులు, విద్యార్థుల హాజరుశాతం, అధ్యాపకుల బోధన, విద్యార్థుల ప్రగతి తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సలాంను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గోపి, సంతోష్‌తోపాటు కళాశాల సీడీసీ సభ్యుడు దాసరి శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శివకుమార్, జలీల్, ఇక్బాల్, స్వరూప్, యాదాగౌడ్, మక్బూల్, నరేశ్, దయానంద్, కార్తీక్, స్వప్న, జమాల్‌ఖాన్, పరమేశ్, రజనీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

వరి పంట పరిశీలన

భిక్కనూరు, అక్టోబర్ 19 : మండల కేంద్రంలో వరి పంటను మండల వ్యవసాయ శాఖ అధికారిణి రాధారెడ్డి శనివారం పరిశీలించారు. పంటకు మెడ విరుపు తెగులు సోకిందని, దాని నివారణకు ఐసో ప్రోతిలిన్, ఆక్సిస్టోబిన్, ట్రై సైక్లోజోల్ మందులను పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవో వినోద్‌గౌడ్, రైతు ప్రభాకర్ పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

నిజాంసాగర్, అక్టోబర్ 19: మండలానికి వచ్చిన పార్ట్-2 పాఠ్య పుస్తకాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో తిరుపతిరెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రెండో విడుతలో మొత్తం 4,500 పాఠ్య పుస్తకాలను మండలానికి సరఫరా చేసిందని చెప్పారు.

బిచ్కుందలో ముస్లింల ర్యాలీ

బిచ్కుంద, అక్టోబర్ 19 : మహ్మద్ ప్రవక్తపై యతి నర్సింగ్ ఆనంద్ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ముస్లింలు బిచ్కుందలో శనివారం శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముస్లింల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. యతి నర్సింగ్ ఆనంద్ వ్యాఖ్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించాలని కోరారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

కరపత్రాల ఆవిష్కరణ

బాన్సువాడ, అక్టోబర్ 19 : పట్టణంలోని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి స్వగృహంలో పండరిపూర్ పాదయాత్ర స్వాముల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పండరిపూర్ మహరాజ్ స్వాములు కబీర్ మహరాజ్, ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింహులు, బోర్లం రెడ్డి సంఘం అధ్యక్షుడు పర్వారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, బుడ్మి నాందేవ్, గోపన్‌పల్లి సాయిలు, సయ్యద్ జలీల్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ సెమినార్

మాట్లాడుతున్న డీఈవో రాజు

కామారెడ్డి, అక్టోబర్ 19 : జిల్లా కేంద్రంలోని దేవునిపల్లిలో ఉన్న జడ్పీహెచ్ఎస్‌లో శనివారం జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో రాజు హాజరై మాట్లాడారు. 'కృత్రిమ మేధస్సు దాని ఉపయోగాలు, అనర్థాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 34 పాఠశాలలు పాల్గొన్నాయి. జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కామారెడ్డి పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థిని సనా మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైందన్నారు. ఈ నెల 28వ తేదీన రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న సైన్స్ సెమినార్ పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటుందన్నారు. జడ్పీహెచ్ఎస్ పాల్వంచ 10వ తరగతి విద్యార్థిని స్ఫూర్తి ద్వితీయ బహుమతి, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పదోతరగతి విద్యార్థిని వర్ణికకు తృతీయ బహుమతి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్ఓ సిద్ధిరాంరెడ్డి, ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, కార్యదర్శి సదాశివుడు, కృపాకర్ రావు, జిల్లాలో వివిధ పాఠశాలల భౌతిక, రసాయన, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

గాంధారి/ ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 19: గాంధారికి చెందిన మంగలి పెంటయ్య, పి.అనిల్, ఉషాబాయికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్లు బండారి పరమేశ్, ఆకుల లక్ష్మణ్, నాయకులు మోహన్‌నాయక్, మనోహర్‌రావు, సంగని బాలయ్య, గడ శంకర్, హైమద్, అల్తాఫ్, భాగ్యానాయక్, సంగని బాబా, బొమ్మని బాలయ్య, నీల రవి, రామకృష్ణ, పత్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామానికి చెందిన లచ్చానాయక్‌కు మంజూరైన రూ.60వేల విలువైన చెక్కును స్థానిక నాయకులు అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ నారాగౌడ్‌తోపాటు యాసిన్, పద్మా రావు, పాండు, ఫకీర్యా తదితరులు ఉన్నారు.

గుండెనొప్పితో కలత చెంది ఒకరి ఆత్మహత్య

లింగంపేట,అక్టోబర్19: లింగంపేటకు చెందిన దొడ్లె దాసుగౌడ్ (52) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అరుణ్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. దాసుగౌడ్ కొంతకాలంగా గుండె నొప్పితో బాధపడుతున్నాడు. ఇప్పటికే రెండు సార్లు స్టంట్ వేశారు. అయినప్పటికీ గుండెనొప్పి తగ్గకపోవడంతో కలత చెందిన అతడు.. ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కుమారుడు విశాల్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

కాళ్లు, కీళ్ల నొప్పులు తాళ లేక వృద్ధురాలు..

లింగంపేట(తాడ్వాయి), అక్టోబర్19: తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన చెవిటి రాజవ్వ (78) ఆత్మహత్య చేసుకున్నదని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. రాజవ్వ రెండేండ్లుగా కీళ్లు, కాళ్ల నొప్పులతో బాధపడుతున్నది. వైద్యం చేయించుకున్నా నయం కాలేదు. దీంతో శనివారం గ్రామ శివారులోని మాలకుంట చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నది. ఆమె కుమారుడు బుచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో మరొకరు..

లింగంపేట, అక్టోబర్19: లింగంపేటకు చెందిన జీనగరి రాజు(51) శుక్రవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అరుణ్ శనివారం తెలిపారు. రాజు కామారెడ్డి పట్టణంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకునే వాడన్నారు. శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లాడని తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసగా మారిన రాజు ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు తనూజ, మేఘన ఉన్నట్లు తెలిపారు.

నిజాంసాగర్‌లోకి మూడువేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజాంసాగర్, అక్టోబర్ 19: నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి మూడు వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నదని ప్రాజెక్టు ఏఈ శివప్రాసాద్ తెలిపారు. 500 క్యూసెక్కుల నీటిని ప్రధాన కాలువ ద్వారా విడుదల చేస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 1405.00అడుగులకు ప్రస్తుతం 1404.92 అడుగుల నీరు నిల్వ ఉన్నదని వివరించారు.

రైతులకు ఇబ్బందులు కలిగిస్తే క్రిమినల్ కేసులు


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

- తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 19: రైతులను ఇబ్బందులకు గురిచేస్తే తాను ఊరుకోనని, క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అధికారులను హెచ్చరించారు. మండలంలోని కిచ్చన్నపేట సింగిల్ విండో పరిధిలోని ధర్మారెడ్డి, మాల్తుమ్మెద సింగిల్ విండో పరిధి ఉన్న గోపాల్‌పేటలో శనివారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. మాల్తుమ్మెద, కిచ్చన్నపేట సహకార సంఘాలకు రెండు ప్యాడీ డ్రైయింగ్ మిషన్లను అందిస్తామని చెప్పారు. అనంతరం నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఎస్‌డీఎఫ్ నుంచి రూ.8లక్షల అందించి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కాలేజీకి మరో ఎనిమిది మంది అధ్యాపకులు అవసరం అని తెలుపడంతో.. జూనియర్ కాలేజీల జిల్లా కన్వీనర్ గులాంకు ఫోన్ చేసి లెక్చరర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పోచారం ప్రాజెక్టుతోపాటు తాండూర్ త్రిలింగేశ్వరాలయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రజిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, కిచ్చన్నపేట, మాల్తుమ్మెద విండో అధ్యక్షులు గంగారెడ్డి, నర్సింహులు, ఆర్డీవో ప్రభాకర్, ఏడీఏ రత్నం, ఎంపీడీవో ప్రభాకర్, తహసీల్దార్ శ్రీనివాస్, నాయకులు విఠల్‌రెడ్డి, సంజీవులు, సురేందర్‌గౌడ్, శ్రీరాంగౌడ్, లక్ష్మణ్, ఇమామ్, కిష్టయ్య, కిరణ్, సాయాగౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న మొండిసడాక్ గ్రామస్తులు

గాంధారి, అక్టోబర్ 19: మొండిసడాక్ గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవో రాజేశ్వర్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పలువురు గ్రామస్తులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

టీకా వేస్తున్న పశువైద్యుడు

పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 19: పిట్లం మండలంలోని గద్దగూడు తండాలో పశువులకు మండల పశు వైద్యాధికారి సంతోష్‌రెడ్డి శనివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. 46 ఆవులు,126 గేదెలకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

గాంధారి, అక్టోబర్ 19: మండలంలోని జువ్వాడీ గ్రామంలో కొన్ని రోజుల క్రితం జరిగిన చోరీ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు శనివారం తెలిపారు. ఈ మేరకు గాంధారి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జువ్వాడీ గ్రామానికి చెందిన వడ్ల రాకేశ్, వడ్ల శ్రీకాంత్ ఇద్దరూ కలిసి అదే గ్రామానికి చెందిన పండరి ఇంట్లో గతంలో చోరీ చేశారు. చోరీ చేసిన ఇత్తడి, రాగి వస్తువులను గాంధారిలోని ఓ దుకాణంలో విక్రయించడానికి ప్రయత్నించారు. వారిపై అనుమానంతో దుకాణం యజమాని పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరాన్ని అంగీకరించారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

అంబులెన్స్ ఏర్పాటుచేయాలి

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 19: మండలానికి 108 అంబులెన్సును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు మాజీ జడ్పీటీసీ మనోహన్‌రెడ్డి శనివారం వినతిపత్రం అందజేశారు. అంబులెన్స్ లేకపోవడంతో అత్యవసర సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

గాంధారిలో ఓపెన్ హౌస్

గాంధారి, అక్టోబర్ 19: పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధారి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు తదితర విషయాలను ఎస్సై ఆంజనేయులు వివరించారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, వాటిని వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు.

సైబర్ నేరాలపై అవగాహన

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 19: మండల కేంద్రం గోపాల్‌పేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు సైబర్ నేరాలపై ఏఎస్సై ఉమేశ్ శనివారం అవగాహన కల్పించారు. సైబర్ నేరాలతో అధికంగా నష్టపోతున్నది రైతులేనన్నారు. రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కానిస్టేబుల్ శ్రీనివాస్, గోపాల్‌పేట, నాగిరెడ్డిపేట, గోలిలింగాల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

SITE FOR SALE

★EAST ఫేసింగ్ 40ft Road గా గల 158 చదరపు గజముల స్థలం అమ్మకమునకు కలదు. హౌసింగ్‌బోర్డ్ బృందావన్ కాలనీ, కామారెడ్డి సెల్: 9618126122, 7981741155

NTZ-334409

CHANGE OF NAME

★I, POKAR CHANDRESH PATEL (Old Name) Changed my name as CHANDRESH PATEL (New Name) S/o. VASANTH PATEL R/o. H.No. 1-4-360/13/A/1, Saraswathi Nagar, Bodhan, Nizamabad. (T.S.)

NTZ-334414

WANTED

★Req. Cashier, Female Waiter, South Indian Lunch & Tandoori Master, Housekeeping for Restaurant @ AS Rao Nagar. 9393123493, 7995900498.

NT-334839-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ క్లాసిఫైడ్ 200/- మాత్రమే. మరిన్ని లైన్లకు లైనుకు 50/- మాత్రమే. "పెద్ద మార్జిన్" ఫీజుతో 4 లైన్లు 250/- పైన తెలిపిన ధరలకు జత కలుపబడును. GST వర్తించును

CHANGE OF NAME

★I, SHAIKH MOHAMMAD NISAR MOHAMMED ABDUL NABI (Old Name) Changed my name as MOHAMMAD NISAR (New Name) S/o. MOHAMMAD ABDUL NABI, R/o.H.No. 1-4-514, Sharbati canal, Bodhan, Nizamabad (T.G.)

NTZ-334412

WANTED PLOTS

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.

NT-336725-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విగ్రహాలను రికవరీ చేయాలి


బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న అయ్యప్ప సేవా సమితి బాధ్యులు

మద్నూర్, అక్టోబర్19: మండలకేంద్రంలోని అయ్యప్ప సన్నిధానం నుంచి చోరీ అయిన పంచలోహ విగ్రహాలు రికవరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణకు మద్నూర్ అయ్యప్ప సేవా సమితి సభ్యులు శనివారం వినతిపత్రం అందజేశారు. అయ్యప్ప మాలధారణ సమయం వచ్చిందని, చోరీకి గురైన విగ్రహాలు త్వరగా రివకరీ చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో హన్మాండ్లు స్వామి, రాజు, రఘు, నాందేవ్, రమేశ్, సంతోష్, దత్తు, నాగేశ్, యాదు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 19: మండలంలోని అంజనితండా పాఠశాలను ఎంఈవో ప్రవీణ్‌కుమార్ శనివారం సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సమయపాలన పాటించాలన్నారు.

గ్రామ సభల ప్రణాళిక రూపొందించాలి